# BLOOD GROUP TESTING AND AWARENESS PROGRAMME FROM 04/03/2022 TO 11/03/2022

An eight-day-long blood group testing and awareness camp was organized by the Red Ribbon Club in collaboration with the Department of Zoology from the 4th of March, 2022, to the 11th of March, 2022. The primary objective of this initiative was to ascertain the blood groups of first-year, second-year degree, and postgraduate students at our college. The significance of such testing lies in its relevance for both blood transfusions and blood donation. Notably, not all blood types are compatible, underscoring the importance of students knowing their blood groups and comprehending the value of voluntary blood donation.

This mass blood grouping camp was executed by skilled students from our college, resulting in the testing of over 1800 students to determine their respective blood groups. The data collected during this endeavour will be invaluable for aiding individuals in need of blood. Key individuals who contributed to the success of this program included the college's Red Ribbon Club Convenor, Mr. Shaik Ismaiel Ali Basha, along with members Sri N. Samba Siva Rao, Sri D. Pavan, and the Head of the Department of Zoology Dr. Sk. Chand Basha, as well as faculty members M. Sahithi and Dr. G. Sakuntala. Their collective efforts made this program a resounding success.

PHOTO GALLERY












ఈనాడు
epaper.eenadu.net

# ప్రాణం నిలిపేందుకు రక్తదానం దోహదం




విద్యార్థులకు రక్త (గ్రూపు) పరీక్షలు నిర్వహిస్తున్న రెడ్ రిబ్బన్ క్లబ్ సిబ్బంది, పక్కన ప్రిన్సిపల్ నారాయణరావు

**విద్యాధరపురం, న్యూస్‌టుడే:** మనిషి ప్రాణం నిలిపేందుకు రక్తదానం దోహదపడుతుందని కేబీఎన్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.నారాయణరావు అన్నారు. కొత్తపేటలోని కాకరపర్తి భావన్నారాయణ కళాశాలలో(కేబీఎన్) జాతీయ సేవాపథకం, రెడ్ రిబ్బన్ క్లబ్ విభాగాలు సంయుక్తంగా డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులకు గురువారం బ్లడ్ గ్రూప్ పరీక్షలు నిర్వహించారు. రక్తదానం చేయడం యువత సామాజిక బాధ్యతగా భావించాలన్నారు. వైస్ ప్రిన్సిపల్స్ వెంకటేశ్వరరావు, రమేష్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు పాండురంగారావు, పవన్‌కుమార్, శేషగిరిరావు, జువాలజీ విభాగాధిపతి చాంద్ బాషా పాల్గొన్నారు.

Date : 11/03/2022 EditionName : ANDHRA PRADESH( KRISHNA )
PageNo :

# రక్తదానంపై అవగాహన పెంచుకోవాలి




**బ్లడ్ గ్రూపింగ్‌ను ప్రారంభిస్తున్న డాక్టర్ నారాయణరావు**

వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ): రక్తదానంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని కాకరపర్తి భావనారాయణ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు తెలిపారు. ఆ కళాశాల జువాలజీ, జాతీయ సేవా పథకం, రెడ్‌రిబ్బన్ క్లబ్ విభాగాల ఆధ్వర్యంలో కళాశాలలోని డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులకు బ్లడ్ గ్రూపింగ్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నారాయణరావు మాట్లాడుతూ రక్తదానం తోటి మానవుల ప్రాణాలను నిలబెడుతుందని తెలిపారు. ఇప్పటికీ సకాలంలో రక్తం అందక వేలాది మంది ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని చెప్పారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ రక్తాన్ని అందించి తోటివారి ప్రాణాలను కాపాడాలని సూచించారు. ముఖ్యంగా తమ కళాశాల విద్యార్థులు ఏటా వందలాది యూనిట్లు రక్తదానం చేసి సేవలందిస్తున్నారని చెప్పారు. వైస్ ప్రిన్సిపాల్స్ ఎం.వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు జె.పాండురంగారావు, వీఎస్‌రావు, డి.పవన్ కుమార్, జువాలజీ విభాగాధిపతి డాక్టర్ ఎస్కే చాంద్‌బాషా, బోటనీ విభాగాధిపతి ఎస్కే అలాబాషా తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Fri, 11 March 2022
https://epaper.sakshi.com/c/66750408

## అర్హులైన ప్రతిఒక్కరూ రక్తదానం చేయాలి




**బ్లడ్ గ్రూపింగ్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ నారాయణరావు**

వన్‌టౌన్, మార్చి 10 (ప్రభన్యూస్): రక్తదానంపై ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని కాకరపర్తి భావనారాయణ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు అన్నారు. ఆ కళాశాల జువాలజీ, జాతీయ సేవా పథకం, రెడ్‌రిబ్బన్ క్లబ్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో కళాశాలలోని డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులకు బ్లడ్ గ్రూపింగ్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ప్రారంభించిన డాక్టర్ నారాయణరావు మాట్లాడుతూ రక్తదానం తోటి మానవుల ప్రాణాలను నిలబెడుతుందన్నారు. ఇప్పటికీ సకాలంలో రక్తం అందక వేలాది మంది ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని చెప్పారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ రక్తాన్ని అందించి తోటివారి ప్రాణాలను కాపాడాలన్నారు. ముఖ్యంగా తమ కళాశాల విద్యార్థులు ప్రతి ఏటా వందలాది యూనిట్లు రక్తదానం చేసి సేవలందిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్స్ ఎం వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు జే పాండురంగారావు, వీ ఎస్‌రావు, డీ పవన్‌కుమార్, జువాలజీ విభాగాధిపతి డాక్టర్ ఎస్కే చాంద్‌బాషా, బోటనీ విభాగాధిపతి ఎస్కే అలాబాషా తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ ఆంధ్రప్రభ Fri, 11 March 2022
https://epaper.prabhanews.com/c/66750709